


### కాంతారావును అభినందించిన మంత్రులు


ప్రభుత్వవిప్‌గా బాధ్యతలు స్వీకరించిన రేగా కాంతారావును మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అభినందించారు. విప్‌గా కాంతారావును ఛాంబర్‌లోని సీటులో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో కలిసి కూర్చోబెట్టిన ఆయన సీఎం కేసీఆర్ ఇచ్చిన అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాంతారావు చురుకైన యువ ఎమ్మెల్యే అని, అభివృద్ధి కోసం ఏదైనా చేయాలన్న తపన గలవాడని ప్రశంసించారు. భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. బాధ్యతల స్వీకరణ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ తెలంగాణ చట్టసభ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని, మారుమూల గిరిజన ప్రాంతానికి చెందిన ఎమ్మెల్యేకు ఇంత అద్భుత అవకాశం ఇచ్చిన సీఎంకి రుణపడి ఉంటానన్నారు. తెలంగాణ అసెంబ్లీకి పేరు ప్రఖ్యాతులు తెచ్చేందుకు తమ వంతు కృషిచేస్తామన్నారు. మంత్రి సత్యవతి రాథోడ్, చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్, ఎంపీలు బండ ప్రకాష్, పసునూరి దయాకర్, మాజీ మంత్రి కడియం శ్రీహరి తదితరులు కాంతారావుకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్టీఏలో రవాణా మంత్రి చాంబర్ ప్రారంభం



**హైదరాబాద్, ప్రభన్యూస్** : రవాణా శాఖ మంత్రి చాంబర్‌ను సోమవారం ప్రారంభించారు. ఖైరతాబాద్ రవాణా శాఖ కమిషనర్ కార్యాలయంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తన చాంబర్‌ను ప్రారంభించారు. సోమవారం కమిషనర్ కార్యాల యంలోని నాల్గవ అంతస్తులో మంత్రి చాంబర్‌ను ప్రారంభించారు. మంత్రి అజయ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం చాంబర్‌లో బాధ్య తలను స్వీకరించారు. రవాణా శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి సునీల్ కుమార్ జోషి, జేటీసీలు జే.పాండురంగ నాయక్, రమేష్, మమతా ప్రసాద్, ఆర్టీవోలు సురేష్‌రెడ్డి, రామచందర్, సుభాష్‌చందర్ రెడ్డి, దుర్గాప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## కాకాసేవలు చిరస్మరణీయం



**కోల్‌సిటీ, ప్రభ న్యూస్** : కార్మికుల పక్షపాతిగా మాజీ కేంద్ర మంత్రి వెంకట స్వామి పేరు తెచ్చుకున్నారని, కాకాగా ప్రజల గుండెల్లో చోటు పొందారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా, గోదావరిఖనిలోని రాజీవ్ చౌక్ వద్ద వెంకటస్వామి విగ్రహాన్ని ఆయన ఆవిష్క రించారు. కార్మికుల పక్షపాతిగా, అనేక సందర్భాల్లో కార్మికుల సమస్యల కోసం ఉద్యమించిన చరిత్ర వెంకటస్వామికి ఉందన్నారు. వెంకట స్వామి పేద ప్రజల కోసం, కార్మికవ ర్గం కోసం చేసిన కృషి ఈ ప్రాంత ప్రజలు ఎన్నటికి మరిచిపోలేర న్నారు. ప్రజలు ముద్దుగా కాకా అంటూ పిలుచుకోవడమే ఆయనకు ప్రజలతో ఉన్న అనుబంధాన్ని చాటుకుంటుంద న్నారు. కేంద్ర మంత్రిని మాజీ ఎంపీ వివేక్, మాజీ మంత్రి వినోద్‌లు సన్మానించారు. బీజేపీ నేతలు గుజ్జుల రామకృష్ణారెడ్డి, సోమారపు సత్యనారా యణ, బల్మూరి వనిత, గట్టయ్య, గుమ్మడి కుమారస్వామి పాల్గొన్నారు.

# ఉమే..



నివేదిక ఇవ్వలేదని డీఎంఈ డా.రమేశ్ రెడ్డి చెప్పారు. త్రిసభ్య కమిటీ పలు పత్రాలు స్వాధీనం చేసుకుందని, వివరాలు సేకరిం చిందన్నారు. రికార్డుల పరిశీలించిన తరువాత విశ్లేషించి నివేదిక రూపొం దించాల్సి ఉంటుందని, సమయం పడుతుందన్నారు.

**నా అభిప్రాయం తీసుకోలేదు: ఆర్ఎంఓ**

నిలోఫర్ ఆస్పత్రిలో సోమవారం విచారణ చేపట్టిన త్రిసభ్య కమిటీ నా అభిప్రాయం తీసుకోలేదు. ఇక్కడ జరిగిన క్లినికల్ ట్రయ ల్స్‌లో వాస్తవాలు బయటికి ఆస్ప విచారణ జరి పించాలి. నిలోఫర్‌లో క్లినికల్ ట్రయల్స్ అన్ పని స్నాయి. త్రిసభ్య విచారణ కమిటీ నా అభిప్రాయాలు సం లేదు. నేను డా. కట్టు బడి క్లినిక విచారణ


**RAIN INDUSTRIES LIMITED**

REGD.OFF: "Rain Center", 34, Srinagar Colony, Hyderabad-500 073, Telangana State, India.

Ph.No. : 040-40401234, Fax : 040-40401214

Email:secretarial@rain-industries.com; website:www.rain-industries.com

CIN: L26942TG1974PLC001693

**ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెప్టెంబరు 30, 2019తో ముగిసిన మూడవ త్రైమాసికం కొరకు కంపెనీ యొక్క ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలు (స్టాండ్ అలోన్, కన్సాలిడేటెడ్ మరియు సెగ్మెంట్) ఇతర విషయాలతోపాటు ఆమోదించుటకు మరియు ఈక్విటీ వాటాలపై మధ్యంతర డివిడెండ్ యొక్క ప్రకటనను పరిశీలించుటకు కంపెనీ యొక్క డైరెక్టర్ల బోర్డు సమావేశం బుధవారం నవంబరు 13, 2019న కంపెనీ యొక్క నమోదిత కార్యాలయం వద్ద జరగనున్నది.

తదుపరి తెలియజేయునది ఏమనగా అక్టోబరు 1, 2019 నుండి నవంబరు 18, 2019 (రెండు రోజులతో సహా) వరకు కాలంలో కంపెనీ యొక్క వాటాలతో లావాదేవి జరుపుటకు ట్రేడింగ్ విండో మూసివుంచబడును. తదనుగుణంగా కంపెనీ యొక్క డైరెక్టర్లు మరియు ఉద్యోగులందరూ ట్రేడింగ్ విండో మూసి ఉన్న కాలంలో కంపెనీ యొక్క వాటాలతో వ్యవహరించరాదని సలహా ఇవ్వడమైనది.

**for RAIN INDUSTRIES LTD**

**S.Venkat Ramana Reddy**
**Company Secretary**

Place : Hyderabad
Date : September 30, 2019



తెలంగాణ ప్రభుత్వము
మరియు భవనముల శాఖ

ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేది :24.09.2019

టెన్ కోర్టు భవనము నందు మరుగుదొడ్డి మరమ్మతు 1 పని కొరకు ఆన్‌లైన్ టెండరు (4వ సారి) ఆహ్వానించబడుచున్నవి. టెండరు -10-2019న సా. 4.00గం.ల నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చు. టెండర్లు సా.4.00గం.లవరకు.తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ఇం వద్ద చూడవచ్చును.

సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆర్&బి) సర్కిల్, నిజామాబాద్.
10 0, Dt. 30.09.2019